

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# ప్రజాస్వామ్యాన్ని అవమానించేలా మీడియా సంస్థలపై దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య

- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త- వైద్యం** ప్రజాస్వామ్యాన్ని అవమానించేలా మీడియా సంస్థలపై దాడులు చేయడం సిగ్గుమాలిన చర్య అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. వైసీపీ శ్రేణులు ప్రణాళికబద్ధంగా ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై దాడికి యత్నించడం దారుణమని మంత్రి ఆనం మండిపడ్డారు. ప్రశ్నించే గొంతును అణచివేయడం వైసీపీ సంస్కృతి అని తీవ్ర విమర్శలు చేశారు. ఆందోళన ముసుగులో దాడులు చేసి భయపట్టాలని చూడడం ప్రజాస్వామ్యానికి ముప్పని వ్యాఖ్యానించారు. అమరావతి అంశంపై ప్రజలకు నిజాలు చెబుతున్న మీడియాను టార్గెట్ చేయడం దారుణం అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రశ్నించినందుకే ఏబీఎన్ పై దాడులు జరగడం విచారకరం అన్నారు. మావిగన్ పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. వైసీపీ రాజకీయ లాభాల కోసం హింసను ప్రోత్సహించడం ప్రమాదకరమన్నారు. రౌడీ మూకలను వెంటవేసుకొని స్వయంగా మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు మీడియా సంస్థపై దాడికి పాల్పడడం వారి సంస్కారానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో అల్లరు సృష్టించాలని చూసి రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలు సహించబోమని హెచ్చరించారు. మీడియా స్వేచ్ఛను కాపాడటం బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో విమర్శలను అంగీకరించలేని పార్టీలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోతాయని వ్యాఖ్యానించారు.

# మీడియా సంస్థలపై దాడులు హేయం

## ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త-వైద్యం** హైదరాబాద్ లో ABN ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నాయకుల దాడి సరికాదని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ప్రశ్నించే గొంతును అణచి వేయడం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతులు కావని చెప్పారు.దాడులు చేసి మీడియాను భయపెట్టాలని చూడడం ప్రజాస్వామ్యానికి ముప్పని అన్నారు.ప్రజాస్వామ్యంలో ఇలాంటి విష సంస్కృతులు మంచివి కావని, మీడియాను గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. మీడియా స్వేచ్ఛను కాపాడటం అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.

# మహిళలపై లైంగిక వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎంత వారైన వారిపై కఠిన చర్యలతో పాటు ఉద్యోగం నుండి సస్పెన్షన్
- జిల్లా కలెక్టర్ హిమాన్ష్ శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ప్రాంగణం లోని తిక్కన భవన్‌లో ఎఆర్‌డి స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో ఐసిడియస్ వారు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పని ప్రదేశాలలో మహిళలపై అఘాయిత్యాలకు, లైంగిక వేధింపులకు గురిచేసిన వారు ఎంత వారైన సరే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తో పాటు ఉద్యోగం నుండి సస్పెన్షన్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా స్పష్టం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు మండల స్థాయి కార్యాలయాలలో, జిల్లా స్థాయి కార్యాలయాలలో ఇంటర్నల్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి వారికి చట్టం మరియు కమిటి ఆవశ్యకతను తెలిసేలా అవగాహ కల్పించాలన్నారు. ఇటీవల తమకు వచ్చిన, అందిన సమాచారం మేరకు మండల రెవిన్యూ అధికారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మహిళలు తమకు పని ప్రదేశాలలో జరిగిన అన్యాయలను నిర్భయంగా ఆయా కార్యాలయ ఇంటర్నల్ కమిటీలకు తెలియచేయాలన్నారు. ఈ రోజు జిల్లా స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. చిన్న పిల్లలచేత వీధులలో బిచ్చమెత్తుకొనే విధంగా చేసే వారి లీడర్లను గుర్తించి వారి పేర్లను తెలియ చేయాలని అన్నారు. పిల్లలను రక్షించి వారికి సరైన మార్గ నిర్దేశం చేయవలసిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఆడ, మగా తేడా లేదని, అందరూ సమానమేనని అన్నారు. జిల్లాలో ఇటీవల జరిగిన ముఖ్య మంత్రి పర్యటనలో మగ అధికారులు కంటే మహిళా అధికారులు క్రషి అభినందనీయమని, వారి వల్లే ముఖ్య మంత్రి పర్యటన విజయవంతం అయిందని కొనియాడారు. త్వరలో చిన్న పిల్లలపై జరుగతున్న అమానవీయ సంఘటనల నివారణకై పోక్సో చట్టంపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలపై జరుగతున్న వేధింపుల కేసులను సరైన సమయంలో సరైన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఐసిడియస్ ప్రాజెక్ట్ అధికారిని హేమా సుజన్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 304 వరకు ఇంటర్నల్ కమిటీలు ఏర్పడ్డాయని అన్నారు. పని ప్రదేశాలలో మహిళల ఇబ్బందులును, సమస్యలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. మహిళలు నిర్భయంగా ముందుకు వచ్చి వారికి జరిగిన అన్యాయాలను తెలియ చేయాలని తెలిపారు. జిల్లా సఖి1 సెంటరు ను ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడైనా సమస్యలు పిర్యాదు చేయవచ్చారు. పిర్యాదు చేసిన 90 రోజులలో పరిష్కారం సూచించడం జరుగుతుందన్నారు. డ్వామా పి.డి గంగా భావాన్ని, బి.సి.కార్పోరేషన్ అధికారి నిర్మలా దేవి మాట్లాడుతూ సున్నిత విషయాలను తెలియచేసే మానసిక స్థైర్యం మహిలలో ఉండాలని, చట్టం పై అవగాహన కలిగి ఉండాలని, అదేవిధంగా ఆయా శాఖల అధికారులు భాద్యత వహించాలని అభిప్రాయ పడ్డారు. తొలుత యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వందన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను విశదీకరించారు. ఎఆర్‌డి సంస్థ ప్రతినిధి బషీర్ మాట్లాడుతూ స్మైల్ సంస్థ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యాక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో కలసి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# ప్రణాళికాబద్ధంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** రానున్న మూడు నెలల్లో వేసవి తీవ్రత దృష్ట్యా జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మే, జూన్, జూలై నెలల్లో వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులను ఆదేశించారు. మెట్ట ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. గ్రామాల్లో చేతిపంపులన్నీ సక్రమంగా పనిచేసేలా, ఓవర్ హెడ్ ట్యాంకులు, తాగునీటి పథకాలన్నీ సమర్థవంతంగా పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. పశువులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తయిన యానిమల్ హాస్టల్స్ ను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సోమశిల, కండలేరు జలాశయాల నుంచి సాగునీటి కాలువలకు ఎంత మేర రైతులకు అవసరమో అంతమేర మాత్రమే విడుదల చేయాలన్నారు. సమగ్ర సాగునీటి యాజమాన్య పద్ధతులను పాటించి నీరు వృధా కాకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజలు వడదెబ్బ బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా బస్‌స్టేషన్లు, జనసంచారం ఉన్న కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులకు ఇబ్బందులు లేకుండా ఎక్కువ నీరు తాగేలా చూడాలన్నారు. మున్సిపాలిటీ కేంద్రాల్లో స్వచ్ఛంద సేవాసంస్థల సహకారంతో చలివేంద్రాలు, మజ్జిగ, షర్బత్, నిమ్మకాయ సోడా, చల్లని పానీయాలు ప్రజలకు అందించేందుకు ప్రముఖ వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడంలో విశేషంగా కృషి చేసిన ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు 50,000 నగదు బహుమతిని అందజేస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఈ వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరు కూడా తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. డిఆర్‌ఓ విజయ్ కుమార్, జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వసుమతి, డ్వామా పిడి గంగాభవాని, వ్యవసాయాధికారి సత్యవాణి, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి

- ఆకస్మిక తనిఖీలతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను నేరుగా పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల
- క్షేత్రస్థాయిలో రైతులతో మట్లాడుతూ సమస్యల పరిష్కారం
- ఖరీఫ్, రబీ సీజన్లలో ఇప్పటిదాకా జిల్లాలో మొత్తం 1,04,245 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- ప్రతి రోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేస్తున్న కలెక్టర్
- ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని అన్నదాతలకు కలెక్టర్ భరోసా





**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల క్షేత్రస్థాయిలో తన పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర అందేలా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల పనితీరును స్వయంగా పరిశీలిస్తున్నారు. ఇటీవల టిపి గూడూరు మండలం వరిగొండతో పాటు విడవలూరు మండలం పార్లపల్లి ప్రాంతాల్లో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి ధాన్యం సేకరణ పరిస్థితులను సమీక్షించారు. ఈ ఆకస్మిక తనిఖీలతో అధికారులు అప్రమత్తమవుతుండగా, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పెరుగుతోంది. తోటపల్లి గూడూరు మండలం వరిగొండలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడి రికార్డులు, నమోదు విధానం, ధాన్యం స్వీకరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని కొనుగోలు విధానం, రైతులకు అందుతున్న సదుపాయాలు, చెల్లింపుల వ్యవస్థపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డుపై నిలిపి ఉంచిన రైతుల ధాన్యంతో కూడిన ట్రాక్టర్లను పరిశీలించిన ఆయన, ట్రక్ షీట్, నమోదు విధానం, ట్రాకింగ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే విడవలూరు మండలం పార్లపల్లి వద్ద రోడ్డుపై ధాన్యాన్ని ఉంచిన రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ధాన్యం సేకరణ వివరాలను తెలుసుకుని, రైతులకు ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2025-26 ఖరీఫ్, రబీ సీజన్లలో ఇప్పటిదాకా జిల్లాలో మొత్తం 1,04,245 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 6,603 మంది రైతుల వద్ద నుండి సేకరించారు. ఈ ధాన్యపు మొత్తం విలువ సుమారు రూ. 249 కోట్లు కాగా, అందులో 5,678 మంది రైతులకు రూ. 211 కోట్లు 24 గంటల లోపు చెల్లింపులు చేయడం జరిగింది. ధాన్యం నాణ్యతపై కూడా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం కొలిచే యంత్రాలను స్వయంగా పరిశీలిస్తూ, ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు జరుగుతున్నదా అన్నది నిర్ధారిస్తున్నారు. ధాన్యం సేకరణ, కొనుగోలు పై కలెక్టర్ ప్రతిరోజు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. రైతులు ఎక్కడా నష్టపోకుండా ఎప్పటికప్పుడు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ధాన్యం రవాణా, గోనె సంచుల సరఫరా, మిల్లులకు తరలింపు వంటి అంశాలపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. రైతుల ధాన్యం ఆలస్యం కాకుండా వేగంగా కొనుగోలు చేసి, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో ధాన్యం సేకరణను సమర్థవంతంగా నిర్వహించి రైతుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా కలెక్టర్ చర్యలు కొనసాగుతున్నాయి. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజకు ప్రభుత్వం భరోసాగా ఉంటుందని కలెక్టర్ అన్నదాతలకు అండగా నిలిచేలా ధాన్యం సేకరణ ప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

# ప్రజల ఆరోగ్యమే దేశానికి నిజమైన శక్తి

- అపోలో హాస్పిటల్స్ చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి




**నెల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త -వైద్యం** దేశం యొక్క నిజమైన శక్తి దేశ ప్రజల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుందని అపోలో హాస్పిటల్స్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి అన్నారు. దేశ శక్తిని చాటేందుకు గానూ ప్రజలందరికి మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా అపోలో హాస్పిటల్స్ దేశ సేవలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి తన సందేశాన్ని తెలియజేశారు. అంతే కాకుండా హెల్త్ ఆఫన ది నేషన్ 2026 పేరుతో నివేదికను విడుదల చేశారు. దేశంలో మారుతున్న ఆరోగ్య మార్పులను తెలియజేశారు. గతంలో వృద్దాప్యంలో వచ్చే మధుమేహం, గుండె పోటు లాంటి వ్యాధులు నేడు 20 నుండి 30 ఏళ్ల వయసు వారిలోనే కనిపిస్తున్నాయని, వ్యాధి లక్షణాలు బయటపడకముందే శరీరం లోపల ఆ వ్యాధి తాలూకు అనారోగ్యం ముదిరి, పరిస్థితి విషమించే వరకు వస్తుందన్నారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోకపోవడం, ప్రాణాంతక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించలేకపోవడమే దీనికి కారణమని డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి వివరించారు. అంటు వ్యాధుల కంటే అంటు వ్యాధులు కాని వ్యాధులు అంటే క్యాన్సర్, కిడ్నీ సమస్యలు, ఊబకాయం వంటిని దేశంలో సైలెంట్ కిల్లర్స్ లా మారుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని, తరచుగా ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స అపోలో హెల్త్ ఆఫ్ దినేషణ 2026 నివేదికలో దేశంతో పాటూ ఆంధ్రప్రదేశ్, నెల్లూరుకు సంబంధించిన ఆరోగ్య పరీక్షల గణాంకాలను తెలియజేశారు. రాష్ట్రంలో 27 శాతం మంది మధుమేహం బాధపడుతున్నారని, 22.5 శాతం మంది అధిక రక్తపోటు , 4.2శాతం మంది రక్తహీనత, 81.8 శాతం మంది ఊబకాయం, 56.7శాతం మంది డిస్లిపిడెమియా అంటే రక్తంలో అధికంగా కొవ్వు ఉన్న సమస్యలతో బాధపడుతున్నట్లు తెలియజేశారు. నెల్లూరు సిటీకి సంబంధించి పరీక్ష చేయించుకున్న వారిలో 27.6 శాతం మందికి మధుమేహం ఉందని , 29.2 శాతం మంది అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని, 21.3 శాతం మందిలో రక్తహీనత ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. నెల్లూరులో 85.3 శాతం మంది అధిక బరువు లేదా ఊబకాయంతో బాధపడుతున్నారని, అత్యధికంగా 73.8 శాతం మందిలో కొలెస్ట్రాల్ లేదా లిపిడి స్థాయిలు అసాధారణంగా ఉన్నట్లు తేలిందని డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలను అవి ముదిరే వరకు వదిలేయకుండా ప్రాథమిక దశలోనే గుర్తించి నివారించడం ద్వారా ప్రతి భారతీయుడు ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగించవచ్చని అపోలో నివేదిక స్పష్టం చేస్తోంది.

# రైతాంగం సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** రైతాంగం సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళశారం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను సిఎంఆర్‌చే విక్రయించిన తరువాత 48గంటల్లో నగదును వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రైతులకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ తదుపరి పంటకు సన్నద్దం కావడానికి తోడ్పడుతుందని వివరించారు. ప్రస్తుతం రైతులు పంట కోతలు ముగించుకొని ఆనందంగా ఉన్న సమయంలో రెండో పంటకు సిద్ధం కావాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సిద్దంగా ఉందని తెలిపారు. రాబోయే నెలలో సోమశిల డ్యామ్ నుంచి కావలి కాలువ ద్వారా కనిగిరి రిజర్వాయర్ నుంచి అల్లూరు ప్రాంతానికి నీరు విడుదల చేసే ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. అవసరమైన ఎరువులను ఇప్పటికే గోదాముల్లో నిల్వచేసి సిద్దంగా ఉంచినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం టిడిపి కలిసి బాధ్యత తీసుకున్నాయని తెలిపారు. రైతు బిడ్డగా మీ పంటలు బాగా పండేలా చూడటం నా బాధ్యతని తెలిపారు.

# ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ విజయవంతానికి చర్యలు

నుడా ఛైర్మెన్ ఎల్ఆర్ఎస్‌ను సీరియస్‌గా తీసుకోవాలి : వైస్ ఛైర్మెన్



**నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ల్యాండ్ రెగలైజేషన్ స్కీంను విజయవంతంగా చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనవాసులురెడ్డి పిలుపునిచ్చారు. అక్రమ లేవుట్లు అనధికారిక భూములను చట్టబద్ధం చేయడానికి ఇదో మంచి అవకాశం అన్నారు. నెల్లూరు, కందుకూరు, ఆత్మకూరు, కావలి మున్సిపల్ కమిషనర్‌లతో కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశం ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్‌లు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్‌పై అవగాహన కల్పించేందుకు దాన్ని విజయవంతంచేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలన్నారు. వార్డు ప్లానింగ్ అధికారులు కొరతగా ఉండడంతో కొంతమేర జాప్యం జరుగుతోందని తన దృష్టికి వచ్చిందన్నారు. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు కమిషనర్‌తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేస్తామని ఎల్ఆర్ఎస్‌ను విజయవంతంగా నిర్వహించాలని కోటంరెడ్డి అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ కష్టపడితేనే విజయవంతం చేయవచ్చునన్నారు. ఈకార్యక్రమంలో కమిషనర్‌తో పాటు నుడా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎస్సీ,ఎస్టీ వినియోగదారులకు ఉచిత సోలార్ ఏర్పాట్లపై వేగవంతమైన చర్యలు



**నెల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త–వైద్యం** విద్యుత్ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో సూర్యఘర్ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ వినియోగదారుల కు ఉచిత సోలార్ విద్యుత్ ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కే.రాఘవేంద్రం అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్‌తో సమీక్ష నిర్వహిస్తూ నిర్దేశిత లక్ష్యాలను సమాయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి వినియోగదారునికి త్వరితగతిన 2 కిలోవాట్ల సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని విజయవంతం చేయాలని సూచించారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ గృహ వినియోగదారులకు ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా 2కిలో వాట్ల సోలార్ సిస్టమ్స్‌ను ఏర్పాటు చేస్తోందని తెలిపారు. నెల్లూరు జిల్లాలో సుమారు 32,534 మంది వినియోగదారులు ఈ పథకం ద్వారా లబ్ది పొందుతున్నారని చెప్పారు. ఒక్కో సోలార్ వ్యవస్థ ఖర్చు సుమారు రూ.1,20,000 వరకు ఉండగా, ఈ మొత్తం వ్యయాన్ని ప్రభుత్వం పూర్తిగా భరిస్తుందని, వినియోగదారులు ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లా మొత్తానికి ఈ పథకానికిసుమారు రూ.390 కోట్ల 40 లక్షలు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. డివిజన్ వారీగా కోవూరు డివిజన్‌లో 8,469 మందికి, కావాలి డివిజన్‌లో 586 మందికి, నెల్లూరు రూరల్ డివిజన్‌లో 10,471 మందికి, ఆత్మకూరు డివిజన్‌లో 557మందికి, నెల్లూరు టౌన్ డివిజన్‌లో 2,131 మంది వినియోగదారులకు ఈ పథకం అమలు జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు జిల్లాకు 6,500 మందివినియోగదారులకు అవసరమైన సోలార్ సామాగ్రి చేరినట్లు తెలిపారు. అందులో భాగంగా 800 మందికిఇప్పటికే ఇన్‌స్టాలేషన్ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన పనులను కూడా యుద్ధ ప్రాతిపదికన వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. అలాగే, ఫీల్డ్ స్థాయిలో పనులను క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ ఎలాంటిఆలస్యం లేకుండా అమలు చేయాలని వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ వారి సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(టెక్నికల్) బాలచంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ రమేష్ చౌదరి, భానునాయక్, శ్రీధర్, నరేంద్రరెడ్డి, బెనర్జీ, ప్రసాద్, పరందామయ్య, తదితరులు అలాగే జిల్లాలోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, వెంబర్స్ పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన సమాజంతోనే జిల్లాతో పాటు దేశాభివృద్ధి సాధ్యం

-ప్రజలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని పాటించాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి వి.సుజాత




**నెల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త-వైద్యం** ఆరోగ్యకరమైన సమాజంతోనే జిల్లాఅభివృద్ధి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి సుజాత పేర్కొన్నారు. మంగళవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరులోని పొదలకూరు రోడ్డు సెంటర్‌అర్బన్ ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి సుజాత జెండా ఊపి ప్రారంభించారు. ఈర్యాలీ క్యాన్సర్ హాస్పిటల్ సారాయి అంగడి సెంటర్ మీదుగాపొదలకూరు రోడ్డు సర్కిల్ వరకు సాగింది. అనంతరం పొదలకూరు రోడ్డు సెంటర్ అర్బన్‌ఆరోగ్య కేంద్రంలో జరిగిన అవగాహన సదస్సులో వి.సుజాత మాట్లాడారు. ప్రజలంతా ఆరోగ్యంగా జీవిస్తే జిల్లా అభివృద్ధితో పాటు దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. శాస్త్రీయ దృక్పధాన్ని కలిగి ఉండడంతో పాటు వైద్యఆరోగ్యశాఖ అందించే సూచనలను పాటించాలని, వాటిని పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వలి, అర్బన్ డిపిఎంఓ డాక్టర్ సునీల్, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ అన్విత, డాక్టర్ ప్రమోద, హాస్పిటల్ కోఆర్డినేటర్ కొండాపురం వెంకటేశ్వర్లు, జిల్లా పీఎంపీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, షేక్ రసూల్, సూపర్‌వైజర్ రమణి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# హత్య కేసులో ఏడు మంది నిందితులకు జీవిత ఖైదు

## - రూ. 10 వేలు జరిమానా

## - 7వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కె. వెంకట నాగ పవన్

**గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** చిల్లకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంచలన హత్య కేసులో 7 మంది నిందితులకు జీవిత ఖైదు, రూ. 10 వేలు జరిమానా విధిస్తూ 7వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కె. వెంకట నాగ పవన్ తీర్పు వెల్లడించారు. వివరాలిలా.. చిల్లకూరు మండలం ఉడతవారిపల్లి గ్రామానికి చెందిన కొద్దాటి సుభాషిణి ఫిర్యాదు మేరకు వ్యక్తి గత విభేదాలు, భూ వివాదాల నేపథ్యంలో నిందులు పథకం ప్రకారం రాత్రి సమయంలో ఇంటిలోని అక్రమంగా ప్రవేశించి కొద్దాటి కోటేశ్వర రావును కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు దర్యాప్తులో నిర్ధారణ అయ్యింది. ఈ కేసులో అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ కె. అంకమ్మ కేసు నమోదు చేసారు. గూడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అక్కేశ్వర రావు సమగ్ర దర్యాప్తు జరిపి నిందులైన కొద్దాటి భరత్ కుమార్, గురుసాల కృష్ణయ్య, పూజారి హరిగోపాల్, కరికెటి శేఖర్, ముగవల్లి కాటయ్య, బడతోరి గిరి, కోట వెంకటేష్‌లను అరెస్టు చేసి చార్జ్ షీట్‌ను కోర్టుకు సమర్పించారు. ప్రస్తుత మానిటరింగ్ అధికారులు గూడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కిషోర్ బాబు, చిల్లకూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్ బాబులు కేసును శిక్ష పడే వరకు పర్యవేక్షిస్తూ కోర్టు ప్రక్రియలను నిబద్ధతతో కొనసాగించారు. కోర్టు లైజన్ అధికారులుగా ఏఎస్ఐ మల్లికార్జున రావు, హెడ్ కానిస్టేబుల్‌లు రామకృష్ణ, జనార్ధన్‌లు సాక్ష్యాలను సమయానికి కోర్టులో హాజరు పరిచి, కేసు విజయవంతంగా పూర్తయ్యేలా కృషి చేసారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కె. వసంత్ కుమార్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులను నెల్లూరు జిల్లా ఎస్‌పి డా. అజిత వెజెండ్ల ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పి డా. అజిత వెజెండ్ల హత్య వంటి ఘోర నేరాలకు పాల్పడినవారికి కఠిన శిక్షలు తప్పవు. పోలీసులు ప్రతి కేసులో పటిష్టమైన సాక్ష్యాధారాలను సేకరించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నారు. నేరస్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ తప్పించుకోలేరని సందేశమిచ్చారు. కోర్టు తీర్పు ఇవ్వడంతో తమకు న్యాయం జరిగిందని మృతుని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేసారు.

# జడ్జిగా నియామకమైన సత్యధనుషను సత్కరించిన ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కావలి బృందావనం హౌసింగ్ కాలనీకి చెందిన దరిశి శ్యాంప్రసాద్, వనజ దంపతుల కుమార్తె దరిశి వెంకట సత్య ధనుష న్యాయ వ్యవస్థలో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన విషయం తెలిసిందే. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సత్కరించి మాట్లాడుతూ తన విశిష్ట సాధనతో కావలికి గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. నీతి, నిజాయితీతో న్యాయంగా ప్రజలకు సేవ చేస్తూ ఉన్నత శిఖరాలను అదిరోహించాలని కోరారు. సత్య ధనుష వెంట తండ్రి దరిశి శ్యాంప్రసాద్ కలరు.

## శారీరక మానసిక సామాజిక ఆరోగ్యమే నిజమైన మహాభాగ్యం




**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కావలి ఎల్డర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక దీప్తి ఫిజియోథెరఫి క్లినిక్‌లో క్లబ్ అధ్యక్షురాలు ఎం.పార్వతీశంకర్ అధ్యక్షతన ఎల్డర్ క్లబ్ హెల్త్ అండ్ హైజిన్ డైరెక్టర్ టి.విద్యవతి నిర్వహణలో మంగళశారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఫిజియోథెరఫి నిపుణులు డాక్టర్ దీప్తి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ఏప్రిల్ 7న జరుపుకుంటే చాలదని ప్రతి వ్యక్తి తన ఆరోగ్యాన్ని తన చేతుల్లో ఉంచుకోవడానికి ఆరోగ్య సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వ్యాధులు లేకుండా ఉండటమే ఆరోగ్యం అనుకోవద్దని నిద్రలేవడం నుంచి రాత్రి నిద్రపోయేవరకు సమయాన్ని బట్టి ప్రతి పనిని సక్రమంగా చేయాలని తెలిపారు. క్లబ్ ఉపాధ్యక్షురాలు సి.శారద మాట్లాడుతూ వైద్య, విద్యా రంగాలను ప్రభుత్వం బలోపేతం చేయడం ద్వారా సామాజిక న్యాయం దిశగా ముందుకు ప్రజలు వెలుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రెజరర్ విద్యాసాగర్, సెక్రటరీ, కె.గోపిక్రిష్ణ, అడ్వైజర్ జాఫర్‌ఖాన్, చెన్నా వెంకట్రామయ్య, రహంతుల్లా, సింగయ్య, వెంకటేశ్వర్లు తదితర క్లబ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## గ్రామసభ అర్జీలపై తక్షణ చర్యలు తీసుకోవాలి తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి



**కొడవలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** గ్రామసభలో ప్రజలు ఇచ్చే అర్జీలను ఆలస్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందని తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి అన్నారు.మండలంలోని ఆలూరుపాడు గ్రామంలో మంగళవారం "వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్" కార్యక్రమాన్ని తొలి రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో మొత్తం 12 అర్జీలు అందగా, వాటిలో ఎక్కువగా భూముల సమస్యలకు సంబంధించినవే ఉన్నాయి. ప్రజల సమస్యలను ఓర్పుతో విన్న తహసిల్దార్, ప్రతి అర్జీని సమగ్రంగా పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కారం చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే, తక్షణ పరిష్కారం సాధ్యం కాని సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో రవికుమార్ రెడ్డి,వినీల్ రెడ్డి, గ్రామ వీఆర్వో రమేష్, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన వృద్ధుడికి న్యాయం ఆక్రమణ నుంచి స్థలం విముక్తి
## కథనానికి స్పందించిన అధికారులు



**కొడవలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండలంలోని తలమంచి గుంటకట్ట గిరిజన కాలనీకి చెందిన ఈగ సంజీవయ్య అనే వృద్ధుడి స్థలంపై జరిగిన ఆక్రమణకు అధికార యంత్రాంగం స్పందించి న్యాయం చేసింది. సుమారు 13 అంకణములు స్థలాన్ని ఒక వ్యక్తి అక్రమంగా ఆక్రమించి, అక్కడ ఇల్లు నిర్మించి అనంతరం చర్చిగా మార్చిన ఘటన వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయంపై"స్థలం ఆక్రమణపై ఫిర్యాదు" మార్చి 30న ప్రచురితమైన ప్రభాతవార్త కథనం అధికారుల దృష్టికి చేరింది. దీనిపై స్పందించిన తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో వెంకట సుబ్బారావు మంగళవారం పరిశీలించారు.అనంతరం ఆక్రమణ జరిగినట్లు నిర్ధారించిన అధికారులు, వెంటనే చర్యలు చేపట్టి అక్రమంగా నిర్మించిన భవనాన్ని సంజీవయ్యకు అప్పగించారు. దీంతో బాధిత వృద్ధుడు ఉపశమనం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గిరిజనుల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గ్రామ సభకు హాజరైన తహశీల్దారు ఘన సన్మానం



**కొడవలూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండలం ఆలూరు పాడు గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశానికి హాజరైన తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డిని గ్రామ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సాలు కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు.ప్రజల సమస్యలను పరిష్కరిం చడంలో ఆమె కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షిం చారు. అనంతరం తహసీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ,"ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోంది. గ్రామసభలు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే మంచి వేదిక. ప్రతి అర్జీని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేస్తాము. ప్రజలు కూడా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి" అని సూచించారు. నాయకులు, వీఆర్వో రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం.. అవగాహన ర్యాలీ




**విడవలూరు,ఏప్రిల్ 7ప్రభాతవార్త:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నెల్లూరుకు చెందిన రూరల్ రీకన్స్ట్రక్షన్ అండ్ రీహెబిలిటేషన్ ఎడ్యుకేషనల్ సొసైటీ (ఆర్‌ఆర్‌ఆర్) ఆధ్వర్యంలో మంగళవారం పొన్నపూడి కొత్తూరు గ్రామంలోని పాఠశాలలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మనిషికి అత్యంత విలువైన సంపద అని, ఆరోగ్యమే మహాభాగ్యం" అనే నానుడిని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టుకోవాలని సూచించారు. ప్రస్తుత కాలంలో ఆహారంలో కల్తీ పెరిగిందని, ఇళ్లలోనే కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకుని రసాయన రహిత కూరగాయలను వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు బయట ఆహారం తీసుకోవడంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు. వైద్య సిబ్బంది సుజాత, యమునా ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, వ్యాధుల నివారణపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, సురేష్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామసుబ్బారెడ్డికి నివాళులర్పించిన వైస్ ఎంపీపీ



**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కోవూరు మండలం పెళ్లకూరు కాలనీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత ఎన్. రామసుబ్బారెడ్డి సోమ వారం మృతిచెందారు. ఈ మేరకు వైస్ ఎంపీపీ శివుని నరసింహులురెడ్డి మంగళవారం రామ సుబ్బారెడ్డి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తన సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట షరాబు సుధీర్‌కుమార్, బాల సుబ్రహ్మణ్యం, తదితరులు ఉన్నారు.

## విందూరులో వేలం పాట నిర్వహణ



**గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** గూడూరు మండల పరిధిలోని విందూరు గ్రామ సచివాలయం నందు డిఎల్‌పివో వాణి రెడ్డి ఆధ్వర్యంలో విందూరు చెరువులోని నల్ల తుమ్మ చెట్లను కొట్టుకొనుటకు బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా ఈమె మాట్లాడుతూ 15 మంది వేలం పాటలో పాల్గొన్నారన్నారు. అద్దంకికి చెందిన శ్రీనివాసు రావు నల్లజి నాలుగు లక్షల 80 వేల రూపాయలు అందరి కన్నా అధిక ధరతో వేలం పాట పాడుకొని గెలుపొందారన్నారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి వేలం పాట నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ మోహన్, పంచాయతి కార్యదర్శి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సేవా పథంలో వేమిరెడ్డి దంపతుల స్ఫూర్తి..
## పేద కుటుంబానికి దువ్వూరు దంపతుల భరోసా



**ఇందుకూరుపేట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కష్టాల్లో ఉన్న పేదవారికి అండగా నిలవడమే పరమావధిగా భావించే నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సేవా స్ఫూర్తితో ఇందుకూరుపేట మండలంలో మరో మానవీయ సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని నిడుముసలి గ్రామం గిరిజన కాలనీకి చెందిన ఎండోటి శాసయ్య కుటుంబానికి టీడీపీ నేతలు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి , దువ్వూరు పావని రెడ్డి దంపతులు భరోసా ఇచ్చారు. నిడుముసలి గిరిజన కాలనీకి చెందిన ఎండోటి శాసయ్య గత కొంత కాలంగా పక్షవాతంతో పోరాడుతూ ఇటీవల మరణించారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో పాటు ఆర్థికంగా చితికిపోయిన ఆకుటుంబం అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా ఇబ్బంది పడుతున్న తరుణంలో దువ్వూరు దంపతులు స్పందించారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డిల ఆదేశాల మేరకు వారి అడుగుజాడల్లో నడుస్తూ మంగళవారం శాసయ్య నివాసానికి వెళ్లి దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, పావనిరెడ్డి దంపతులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5వేలు నగదును వారి కుమారుడికి అందజేశారు. ఈ సందర్భంగా దువ్వూరు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి ఎప్పుడూ పేద ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తారని , వారి స్ఫూర్తితోనే తాము ఈ చిన్న సహాయం అందజేశామని తెలిపారు. నియోజకవర్గంలో ఆపదలోఉన్న ప్రతి ఒక్కరికి వేమిరెడ్డి దంపతుల అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు సతీమణి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన వైసీపీ నేతలు



**బిట్రగుంట ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీకి లోని కొత్తూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు ఏనుగుల ప్రభాకర్ రెడ్డి సతీమణి మరియమ్మ అకాల మృతి చెందడం పట్ల మండల వైసీపీ నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీటీసీ సభ్యులు ఏకే సుందర్ రాజ్ తోపాటు పార్టీ సీనియర్ నేతలు పర్రి అంకులయ్య, గోపిశెట్టి వెంకయ్య, సాగర్, సూరపనేని శ్రీనివాసులు, గంగపట్ల పాపయ్య తదితరులు ఆమె పార్థీవ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు

## బాయ్స్ ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకం






**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన బాయ్స్ ఫౌండేషన్ గత సంవత్సరాలుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని జనసేన నేత గాదిరాజు జీవన్‌కృష్ణ తెలిపారు. కోవూరులోని పెళ్లకూరు కాలనీ సెంటర్‌లో బాయ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న యువతకు తాము ఎల్లప్పుడూ సహకారం అందిస్తూనే ఉంటామన్నారు. ఫౌండేషన్ సభ్యుడు కళ్యాణ్ మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జీవన్‌కృష్ణ సహకారంతో ఈ చయలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. యువతకు ఎల్లవేళలా మద్దతు ఇస్తూ జీవన్‌కృష్ణ ముందుంటారని, ఇందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా జీవన్‌కృష్ణను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు సాయిచరణ్, శ్రావణ్, ధనుష్, హర్ష, మనోజ్, సాయి, వెంకీ, తదితరులు ఉన్నారు.

## ఇనమడుగులో పీజీఆర్ఎస్ పిటిషన్ పరిశీలన



**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలో పంచాయతీకి సంబంధించిన డ్రైనేజీ నీరు తమ సాగునీటి కాలువలో కలుస్తున్నాయని, ఆ ప్రాంతానికి చెందిన సుబ్బయ్య అనే వ్యక్తి పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆ స్థలాన్ని కోవూరు తహసీల్దార్ సుబ్బయ్య, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రమేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## టి.బి ముక్తా భారత్ అభియాన్ విజయవంతం చేయండి
## ..అడిషనల్ డియంహెచ్ఓ డా.ఖాధర్ వలి



**రాపూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** 100 రోజుల టీబి ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అడిషనల్ డియంహెచ్ఓ, జిల్లా కుష్టు మరియు క్షయ వ్యాధి నియంత్రణాధికారి డాక్టర్ ఖాధర్ వలి కోరారు.మంగళవారం ఆయన రాపూరులోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి సూపరిడెంట్ డా. అర్షియాతో సమావేశమై టీబి ముక్తా భారత్ అభిమాన్ కార్యక్రమం అమలుపై చర్చించారు. క్షయ వ్యాధికి సంబందించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. క్షయ వ్యాధి నియంత్రణ సిబ్బందితో కలసి సమన్వయంగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసి క్షయ వ్యాధి నిర్మూలనా లక్ష్యాన్ని సాధించేందుకు అందరు కలసి పనిచేయాలని ఆయన కోరారు. ఈయన వెంట పలువురు వైద్య సిబ్బంది వున్నారు.

## శానాయపాళెంలో వన్‌మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్




**రాపూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండలంలోని శానాయపాళెం గ్రామంలో మంగళవారం తహశిల్ధార్ లక్ష్మీనరసింహం ఆధ్యక్షతన వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విజిట్స్‌లో బాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సంబందించి ప్రజల నుండి తహశిల్ధార్ లక్ష్మీ నరసింహం అర్జీలు స్వీకరించారు. వివిద సమస్యల పరిష్కారానికి సంబందించి మొత్తం 18 అర్జీలను గ్రామస్తులు ఈ సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి తిక్కమనేని ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సంబందించి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో వారానికి ఒక్కసారి చొప్పున మొత్తం ఒక నెలలో నాలుగు పర్యాయాలు ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శానాయపాళెం గ్రామంలో మరలా 15వ తేది, 21 వ తేది, 27 తేది ఈ రెవెన్యూ సభ నిర్వహించడం జరుగతుందని సమస్యలు వున్న ప్రజలు ఈ సమావేశాలలో అర్జీలు సమర్పించి పరిష్కారం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇనస్పెక్టర్ రవి తేజ, గ్రామ రెవెన్యూ అధికారి మహేంద్ర, పలువురు గ్రామస్తులు పాల్గోన్నారు.

## 12న బండ్లపల్లిలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి
**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్**




**గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ఈ నెల 12వ తేదీన అనంతపురం జిల్లా బండ్ల పల్లిలో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సి.హెచ్.ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలుతో ఇప్పటికే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారు అన్నారు. ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరునే కొనసాగించాలన్నారు. జి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయిస్తుండగా, 10 శాతం నిధులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించేదన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు భరించాల్సి ఉన్నందున, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేసే ప్రమాదమున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు జరిగే పాదయాత్రలో, బహిరంగ సభలో ప్రతి ఒక్కరు పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్, అరుణతేజ, శేషాద్రి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘటిక సిద్దేశ్వరంలో మూడురోజుల పాటు విగ్రహా ప్రతిష్టాపన



**సీతారామపురం ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన ఘటిక సిద్దేశ్వరంలో ఈనెల 10 వ తేది నుండి 12 వ తేది వరకు మూడు రోజుల పాటు విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని నిర్వాహకులు శ్రీరాం మహేష్ తెలిపారు. మంగ ళవారం విగ్రహాల ప్రతిష్టాపన, మహోత్సవ ఆహ్వాన పత్రికలను పంపిణి చేశారు. పదోవతేది ఉదయం సీతారా మపురం నుండి సిద్దేశ్వరం వరకు భక్తులతో బైకు ర్యాలీ ఉంటుందని అన్నారు. అదేవిధంగా సీతారా మపురం నుండి సిద్దేశ్వరంకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం అయిందన్నారు. మూడు రోజులుపాటు నిర్వహించే మహోత్సవాలను భక్తులు ప్రజలు భారీగా పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు.

## ఉదయగిరి నుండి నెల్లూరుకు నాన్‌స్టాప్ నడపాలని రిక్వెస్ట్



**ఉదయగిరి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి ఆర్టీసీ డిపో నుండి ఉదయగిరి నుండి నెల్లూరు నాన్ స్టాప్ సర్వీసులు నడపాలని పలువురు ప్రయాణికులు కోరారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రమేష్ కుమార్ మాట్లాడుతూ డయల్ యువర్ డీఎం మంగళవారం జరిగింది. పలువురు ఫోన్లు చేసి తమ సూచనలు చెప్పారు. మొత్తంగా 8 వినతులు వచ్చినట్లు డీఎం తెలిపారు. నెల్లూరు నుంచి సీతారాంపురం వరకు కార్గో సర్వీస్ ఏర్పాటు చేయాలని ఉదయగిరి నుంచి బద్వేల్ మీదుగా తిరుపతికి బస్సు సర్వీసు నడపాలని తదితర విషయాల మీద ఎనిమిది వినతులు వచ్చినట్లు డిపో మేనేజర్ తెలిపారు.

## ఉదయగిరి మండలంలో త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ఉదయగిరి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలో త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తామని ఉదయగిరి ఇన్‌చార్జి వ్యవసాయశాఖ అధికారి పి.చెన్నారెడ్డి తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కొట్టాలపల్లి సొసైటీ ద్వారా వరి ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ఈ మేరకు ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. త్వరలో తేదీ ప్రకటించి రైతుల నుంచి సచివాలయ ఉద్యోగులకే ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు.

## స్కూల్ వ్యాను బైకు ఢీ ఒకరు మృతి



**కలువాయి ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** స్కూల్ వ్యాను బైకు ఢీకొనడంతో బైకు మీద వున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం కలువాయి మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని తోపుగుంట గ్రామ పరిధిలో కలువాయి నుండి స్కూల్ పిల్లల్ని తీసుకొని తోపు గుంట వైపు వెళుతున్న స్కూల్ వ్యాను అదే విధంగా తోపు గుంట నుండి కలువాయివైపు వస్తున్న బైకు ఎదురెదురుగా ఢీకొన్నాయి. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ కోటయ్య బైకుపై ఢీకున్న వ్యక్తులను 108 ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

బైకు పై ప్రయాణిస్తున్న వారిలో అనంతసాగరం మండలం పడమటి కంభంపాడు గ్రామానికి చెందిన ఉదయగిరి బాబ కలువాయి మండలం నూకన్నపల్లి గ్రామానికి చెందిన కలువాయి పెంచలయ్య అనే ఇద్దరు వ్యక్తులలో ఉదయగిరి బాబు అనే వ్యక్తి మృతి చెందాడు.

## సీతారామపురం ఆర్‌టిఐ కో కన్వీనర్లుగా ఎన్నికైన
## వారికి నియామక పత్రాలు అందజేత



**సీతారామపురం ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ సీతారామపురం మండల ఆర్‌టిఐ కో కన్వీనర్‌గా ఎన్నికైన వారికి మంగళవారం జిల్లా బిజెపి ఆర్‌టిఐ ,కో కన్వీనర్ ముడమాల రమేష్‌రెడ్డి నియామక పత్రాలను అందజేశారు.సీతారామపురం మండలం నుండి మండల ఆర్‌టిఐ కో కన్వీనర్‌గా నియమించామని వారిలో సీతారామపురంలోని పండ్రంగ్ గ్రామానికి చెందిన సింగాల రమణయ్య, సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జొన్నలగడ్డ సుబ్బారావు, అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన జ్యోతి మయూరిలను నెల్లూరు జిల్లా బిజెపి అద్యక్షులు వంశీదర్‌రెడ్డి ఆదేశాల మేరకు సీతారామపురం మండల బిజెపి ఆర్‌టిఐ కో కన్వీనర్లుగా నియమించారు.అనంతరం ఎంపిడిఒ వై .శివప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## బంగ్లా సెంటర్‌లో కమ్యూనిటీ టాయిలెట్లు నిర్మాణం



**వింజమూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** వింజమూ రులోని అత్యంత రద్దీగా ఉండే బంగ్లా సెంటర్‌లో ప్రజల సౌకర్యార్థం కమ్యూనిటీ టాయిలెట్లు నిర్మాణా నికి శ్రీకారం చుట్టారు. ఎంపీలాడ్స్ నిధుల నుంచి మంజూరైన 19 లక్షల రూపాయలతో ఈ టాయిలెట్లను నిర్మించనున్నారు. అందులో భాగంగా మంగళ వారం ఉదయగిరి ఎమ్మెల్యేకాకర్ల సురేష్, తహసీల్దార్ ఎస్‌కే హమీద్ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ భావనారాయణతో కలిసి బంగ్లా సెంటర్ పరిసరాల్లో నిర్మాణానికి అనువైన స్థలాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ఎంపీ నిదులతో ఈసౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. బంగ్లాసెంటర్ వంటి ప్రధాన కూడలిలో టాయిలెట్లు లేక ప్రయాణికులు, స్థానికులు పడుతున్న ఇబ్బం దులను ఈ నిర్మాణం ద్వారా శాశ్వతంగా పరిష్కరించనున్నారు. స్థల పరిశీలనపూర్తయిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించి, యుద్ద ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అధికారుల సమన్వయంతో నిర్మాణ నాణ్యత విషయంలో రాజీ పడకుండా, ఆధునికవసతులతోనీటిని తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడానర్సా రెడ్డి,తెలుగుదేశంపార్టీ పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి,సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, సొసైటీ డైరెక్టర్ కోడూరు నాగిరెడ్డి, ముస్లిం మైనార్టీ కోఆప్షన్ సభ్యులు షేక్‌రఫీ, తెలుగు యువత నాయకులు దుద్దిగుంట శ్రీనివాసరెడ్డి, ఏగినేని శ్రీనివాసనాయుడు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న పేదలకు అండగానిలవడంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మరో సారి తన ఉదారతను చాటుకున్నారు. వింజమూరు పంచాయతీ పరిధిలోని నడిమూరు గ్రామానికి చెందిన యత్తపు భాస్కర్‌రెడ్డి అనే వ్యక్తి తీవ్రఅనారోగ్యంతో బాధపడుతూ, అత్యవసర చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఎమ్మెల్యే చొరువతో భారీ ఆర్థికసాయం అందింది. ఖర్చులు కుటుంబానికి భారంగా మారాయి. ఈ విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, వారిని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారాసహాయం కోరుతూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం సంబంధిత అధికారులతో స్వయంగా మాట్లాడి కేసు తీవ్రతను వివరించి ప్రత్యేక శ్రద్ద తో 8 లక్షల రూపాయల ఎల్ఓసీ మంజూరు చేయించారు. మంగళవారం ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన హామీ పత్రాన్ని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరైనా అనారోగ్యం లేదా ఇతర ఆపదల్లో ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సాయం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. తమ కష్టకాలంలో స్పందించి, తక్షణమే రూ.8లక్షల సాయం అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కృష్ణపట్నం మొలక పోలేరమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

**ముత్తుకూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** కృష్ణపట్నం గ్రామ దేవతైన మొలక పోలేరమ్మను సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఎల్లవేళలా ఉం డాలని కోరారు. గ్రామస్తులు సమిష్టి కృషితో జాతర ఏర్పాట్లకు గ్రామస్తులు అందరూ సమయాయుక్తం కావడం అభినందనీయమన్నారు. జాతర ఏర్పాట్లకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం బొనిగి ఆనందయ్యను పరామర్శించారు. అలాగే ముత్తుకూరులోని కాలమ్మ గుడిలో ఈదూరు రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కృష్ణాపట్నం సొసైటి అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు మునుకూరు రవికుమార్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీటిబొట్టు.. ఒడిసి పట్టు :ఎఇ మునిరత్నం



**కోట,ఏప్రిల్ 7 ప్రభాతవార్త** ఆకాశం నుంచి జాలువారే ప్రతి నీటిబొట్టును ఒడిసి పట్టడం.. ప్రతి ఎకరాకు సాగునీరందించడం,ప్రతి రైతుకు భద్రత కల్పిచడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం 100 రోజుల జల సంరక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని నీటిపారుదలశాఖ ఎఇ ఎస్.మునిరత్నం చెప్పారు.మండల పరిధిలోని వజ్జావారిపాళెం గ్రామంలో మంగళవారం జల ధార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిభద్రత.. సాగునీటి సంఘాల బాధ్యత నినాదంతో వర్షాలు కురిసేలోపు జల వనరుల్ని అభివృద్ది చేయాలన్నారు. గ్రామం యూనిట్‌గా భూగర్భ జలమట్టం పెంచే ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయిపేర్కొన్నారు. . ఈ నెల 6 నుంచి 15 తేదీలోపు ఏ ఊరిలో ఏయే పనులు చేపడితే భూగర్భ జల మట్టం పెరిగి సాగు తాగునీటి అవసరాలు తీరుతాయో గుర్తించడం జరుగుతోందన్నారు. జులై.16 నుంచి 20లోపు కలెక్టర్ నుంచి అను మతులు తీసుకోవడం జరుగుతుదన్నారు చెరువుల అభివృద్ధిపై రైతులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి,ఎం.సుచ్చేంద్రప్రసాద్, ఆర్‌డబ్లుఎస్,ఎఇ అరవింద్,రైతులు పాల్గొన్నారు.

## మాలేపాటి శ్రీకాంత్ నాయుడుపై జరిగిన హత్యాయత్నం కేసుకు సంబంధించి కొనసాగుతున్న విచారణ



**దగదర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** మాజీ సీనియర్ జర్నలిస్టు ప్రస్తుత దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డె శ్రీకాంత నాయుడుపై గత ఏడాది డిసెంబర్ 10వ తేదీ రాత్రి జరిగిన హత్యాయత్నం కేసులో మాలేపాటి రవీంద్రనాయుడు, కంచర్ల సునీల్ కుమార్, కంచర్ల రమేష్‌లు విచారణ నిమిత్తం సైబారాబాద్ పోలీసుల ముందు మంగళవారం విచారణకు హాజరయ్యారు. అల్లాపూర్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ విచారణలో విచారణ అధికారుల బృందం ముద్దాయిలను కేసుకు సంబంధించిన పలు కీలక అంశాలపై విచారణ మొదలు పెట్టింది. ఉదయం 11గంటలకు మొదలైన విచారణ ఇంకా కొనసాగుతూనే ఉంది. విచారణలో శ్రీకాంత్ నాయుడుపై జరిగిన హత్యాయత్నానికి చనిపోయిన మాలేపాటి సుబ్బానాయుడు కారణం వచ్చు అని తమకేమీ సంబంధం లేదని ముద్దాయిలు తెలిపినట్లు సమాచారం. శ్రీకాంత్ నాయుడు హత్యాయత్నానికి 53 రోజుల ముందు సుబ్బానాయుడు మృతి చెందాడు కదా ఆ తరువాత ఈ సఫారీ హత్య కుట్ర కొనసాగించింది ఎవరు అనే అంశాలపై పోలీసు విచారణ కొనసాగుతుంది. విచారణకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సమాన పనికి సమాన వేతనం కల్పించాలి



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటిలో పనిచేస్తున్న రోజువారి కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దామ అంకయ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు తెలిపారు. మంగళవారం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసనలు చేపట్టారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ పణికుమార్‌కు వినతిపత్రాన్ని అందజేసి మాట్లాడారు. 2014నుంచి డైలీవేజెస్ కింద పనిచేస్తున్న కార్మికులను కాదని మూడునెలల నుంచి పనిచేస్తున్న కార్మికులను ఆప్కాస్‌లో చేర్చడం న్యాయ సమంజసం కాదన్నారు. ఈ విధంగా ఎందుకు చేస్తున్నారో కమిషనర్ శ్రావన్‌కుమార్ తెలిపాలన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పట్టణ ప్రజలను కాపాడిన కార్మికులు కాదని కొత్తగా నియామకాలు చేపట్టడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. కోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని తెలిపారు. ఆప్కాస్ కార్మికులకు చెల్లించే వేతనాలనే డైలీ కార్మికులకు కూడా చెల్లించాలన్నారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.10,400లు చాలడం లేదని అవికూడా నాలుగు నెలలకు ఒక్కసారి చెల్లిస్తుండడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి పి.బోసు, ఏఐటియుసి అధ్యక్షులు ఎడ్లూరు రవి, సిపిఐ నాయకులు కె.నరసింహారావు తదితర కార్మికులు పాల్గొన్నారు.

## అంకయ్య పార్థీవదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామానికి చెందిన ఏఎంసి వైస్ ఛైర్మెన్ చెంచంగారి శ్రీనివాసులు తమ్ముడు కుమారుడు అంకయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి మంగళవారి స్థానిక వైద్యశాలకు చేరుకొని మార్చురీలోని అంకయ్య పార్థీవదేహాన్ని సందర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాడ సంతాపాన్ని తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ తదితరులు ఉన్నారు.

## కచ్చేరి మెట్టలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కావలి పురపాలక సంఘం పరిధిలోని కచ్చేరిమిట్ట నందు స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పురపాలక సంఘం కమిషనర్ శ్రావన్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కచ్చేరిమిట్ట ప్రాంతంలో మురుగునీరును ఇతర అపరిశుభ్రమైన ప్రదేశాలను పరిశీలించి పురపాలక సంఘం పారిశుద్ధ్య కార్మికుల ద్వారా శుభ్రపరచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అన్ని వార్డుల నందు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటీర ఇన్స్‌పెక్టర్, సెక్రటరీలు, టిడిపి నాయకులు, తిరువీది ప్రసాద్, పాలదుగు మురళి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఏరియా వైద్యశాల మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఉషబాల, ఆర్ఎంఒ డాక్టర్ ప్రమీలలు తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదాన్ని పాటించాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సంద ర్భంగా మంగళశారం స్తానిక ఏరియా వైద్యశాలలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు జనరల్ హెల్త్, ఒరల్‌హెల్త్, ఒరల్ క్యాన్సర్ గురించి సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. నోటి క్యాన్సర్‌పై దంతవైద్యులు డాక్టర్ రోజారాణి అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హరిత, విజయ వాణి, నర్సులు వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏబీఎన్ కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తున్నాను ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగాశిక్షించాలి

**నెల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త- వైద్యం :** జగన్ ఆదేశాలతో, మాజీ మంత్రుల నేతృత్వంలో వైసీపీ అల్లరి మూకలు ఏబీఎన్ కార్యాలయంపై దాడులకు తెగబడ్డారు, అమరావతి అభివృద్ధిని జగన్ ఓర్వలేకపోతున్నారు, అమరావతిపై వారి వైఖరిని ప్రశ్నిస్తే సహించలేకపోతున్నారని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు బీదరవిచంద్ర అన్నారు. ఏబీఎన్ కార్యాలయంపై పైశాచికంగా దాడి చేసి,పత్రికా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యంను వైసీపీ మూకలు అపహాస్యం చేశాయి. వైసీపీ మూకల దాడులకు ఏబీఎన్ బెదరదు. నిజాలు నిర్భయంగావాస్తవాలను సూటిగా చెప్పగలిగే దమ్మున్న ఛానల్ ఏబీఎన్ అన్నారు. మావిగన్ పిచ్చి ప్రతిపాదనతో రాష్ట్ర రాజకీయాల్లో వినోదాన్ని పండిస్తున్నారు జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా, తమను ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం వైసీపీకి అలవాటుగా మారింది. అధికారం కోల్పోయినా, కనీసం ప్రతిపక్ష హోదా దక్కకపోయినా వైసీపీ అధినేత తీరు మాత్రం మారలేదు. ఏబీఎన్ కార్యాలయంపై జరిగిన దాడిని ఖండిస్తున్నాను. ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగాశిక్షించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు.

## వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోండి



**కోట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ప్రతిరోజు కనీసం 30 నిమిషాలు నడక, వ్యాయామం, యోగా వంటివి చేస్తే ఆరోగ్యవంతులుగా ఉంటారని కోట మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దోమోప్రియరావు అన్నారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కోట ప్రభుత్వాసుపత్రిలో వైద్యులు, ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దోమోప్రి యరావు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్య మని, ఆరోగ్యానికి మించిన సంపద లేదని చెప్పారు. ప్రతి ఒక్కరు అవగాహనతో జీవన శైలిని మార్చుకొని ఆనందంగా జీవించాలని కోరారు. ప్రతిరోజు వ్యాయామం చేయడం, జింక్ ఫుడ్స్ మానడం, పరిశుభ్రత పాటించడం, నూనెలు, మసాలాలు తగ్గించడం, మితాహారం తీసుకోవడం, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవడం, యోగా, ధ్యానం చేయడం వంటి ఆరోగ్యసూత్రాలు పాటించడం వలన ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యానికి మించిన సంపద మరొకటి లేదన్నారు. చాలామంది నడవడం మానేసి కుర్చీలకే పరిమితం అవుతున్నారని తెలిపారు. ప్రకృతి ప్రసాదించిన అమృతాన్ని వదిలేసి రంగులు, రుచుల వెంట పడుతున్నారని తెలిపారు. చాలామంది రేపటి గురించి ఆందోళన, నిన్నటి గురించి అసహనం కలుగుతుండటంతో నేటి సంతోషాన్ని ప్రశాంతతను దూరం చేసుకుని రోగాలు తెచ్చుకుంటున్నారన్నారు. ఒత్తిడి పెరిగితే రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మా శిలామణి హాస్పిటల్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



**వింజమూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** వింజమూరులోని డాక్టర్ మాశిలామణి హాస్పిటల్ నందు ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై అవగాహన కలిగి ప్రపంచ ఆరోగ్య దినోత్సవం గురించి తెలుసుకోవాలన్నారు. ఆరోగ్యం విలువ తెలుసు కాబట్టే సొంత ఖర్చులతో కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆరోగ్య సంజీవిని అనే పేరుతో పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలను గతంలో ఏర్పాటు చేసినట్లు ఆయన గుర్తు చేశారు. మెట్ట ప్రాంతంలో డాక్టర్ మా శిలామణి చేస్తున్న ఆరోగ్య సేవలు గురించి కొనియాడారు. ఆయనకు దేవుడు మంచి ఆరోగ్యం ఇచ్చి ఇంకా లక్షలాది మంది రోగులకు వైద్యం అందించాలని ఆకాంక్షించారు. డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ ఆవశ్యకతను గుర్తు చేశారు. అంతే కాకుండా స్థానిక ఎమ్మెల్యే అనతి కాలంలో ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యలను త్వరితగతిన పూర్తి చేశాన్నారు. వింజమూరు ప్రజల దహార్తిని తీర్చేందుకు ఇటీవలే స్థానిక నాయకులతో కలిసి చెరువు పనులు చేపట్టి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేత వింమూరు సమ్మర్ స్టోరేజి ట్యాంకుకు నిధులు మంజూరుకు ఆమోదం పొందారన్నారు. తన సర్వీస్ చాలా మంది ఎమ్మెల్యేలను చూశానని కానీ ఎమ్మెల్యేక ఆకర్ల సురేష్ చిన్న పెద్ద తేడా లేకుండా ఎవరు పిలిచినా ప్రతి కార్యక్రమంలో పాల్గొంటూ ప్రజల మెప్పు పొందుతున్న నాయకుడని ప్రశంసించారు. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ద ఉన్నందునే వింజమూరికి డయాలసిస్ సెంటర్‌ను ఏర్పాటు చేశారని ఉదయగిరిలో కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. అవకాశం కల్పిస్తే ఎమ్మెల్యేతో కలిసి పని చేయాలని ఉందని తన మనసులో మాటను చెప్పకనే చెప్పారు. దాంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కలుగజేసుకొని వైద్యుడిగా అనేక ఏళ్లగా పేద ప్రజలకు సేవలు అందించారని అలాగే రాజకీయ రంగంలోకి విచ్చేసి ప్రజలకు మరింత సేవ చేయాలని కోరారు. తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని తదనంతరం స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రోగులకు, బాలింతలకు, పేద మహిళలకు పౌష్టికాహారం అందజేస్తూ వారి బాగోగులు గురించి విచారించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట హాస్పిటల్ ఫౌండర్ నిర్మల, డాక్టర్ ప్రశాంత్, టీడీపీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, పట్టణ అధ్యక్షుడు గురజాల గోపి, టీడీపీ సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాస్ నాయుడు, యోగినేని శ్రీనివాసులు నాయుడు, కో ఆప్షన్ నెంబర్ రఫీ, తెలుగుదేశం పార్టీ రైతు కార్యదర్శి నరేంద్ర, హాస్పిటల్ సీఈఓ సీహెచ్ హెప్సీ బా, మల్లిఖార్జున, కీర్తన, ప్రేమలీల, తిరుమలేష్, కీర్తి,జయరాజ్, సుజిత్, సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కడలూరు, పుదుచ్చేరి హైస్పీడ్ బోట్ల అక్రమ వేటకు అడ్డుకట్ట



**ముత్తుకూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** పుదుచ్చేరి, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన కడలూరు ఫిషింగ్ బోట్ల అక్రమ ప్రవేశాన్ని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది. కోస్టల్ పోలీస్ వింగ్ స్టేట్ ఇంచార్జ్, విశాఖ మెరైన్ ఐజీ గోపీనాథ్ జెట్టి, ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ మధుసూధన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం సముద్రంలో గస్తీ చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి మూడు హైస్పీడ్ గస్తీ బోట్లతో సముద్రంపై నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నామన్నారు. నెల్లూరు, తిరుపతి, ప్రకాశం, బాపట్ల జిల్లాల సముద్ర జలాల్లో అక్రమంగా చేపల వేటకు ఇతర రాష్ట్రాల బోట్ల ప్రవేశాన్ని నిరోధించేందుకు ఈ గస్తీ నిర్వహిస్తున్నామన్నారు. అడిషనల్ ఎస్పీ మధుసూధన్ రావు స్వీయ పర్యవేక్షణలో గస్తీ బోట్లలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెరైన్ పోలీస్, మత్స్యశాఖ, అటవీశాఖ అధికారులతో సమన్వయంతో సంయుక్త బృందంగా గస్తీ చర్యలు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమంలో డీఎస్పీ బాలిరెడ్డి, సీఐ వెంకటేశ్వర రెడ్డి, ఇందుకూరుపేట ఎస్ఐ నాగార్జున రెడ్డి, ఎఫ్డీవోలు శ్రీనివాసరావు, సందీప్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఇటువంటి గస్తీ నిర్వహించడం ద్వారా సముద్రంలో అక్రమ ప్రవేశాలు, అక్రమ వేట కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలమని అడిషనల్ ఎస్పీ మధుసూధన్ రావు తెలిపారు.

## ఆరోగ్యవంతమైన ప్రజలే ఏ దేశానికైనా వెన్నముక



**నెల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త -వైద్యం :** దేశ అభివృద్ధికి ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలని జనరల్ లాప్రోస్కోపిక్ అండ్ లేజర్ సర్జన్ వైద్యులు, డాక్టర్ పాలకొల్లు అమర్నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు వేదాయపాలెంలోని సుస్మిత నర్సింగ్ కళాశాల, జిల్లా యువజన సంక్షేమ శాఖ పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ర్యాలీ , అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ అమర్నాథ్ రెడ్డిర్యాలీని ప్రారంబించి కళాశాల సమావేశ మందిరంలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఏ దేశమైన పరిపూర్ణంగా ముందుకెళ్లాలంటే ప్రజలుఅనారోగ్యానికి లోను కాకుడదన్నారు. ఆరోగ్యంపై అవగాహన లోపం , విద్య లేకపోవడం మూలంగా భారతీయుల్లో చాలా మందికి ఆరోగ్యంపై శ్రద్ద లేకుండా పోయిందన్నారు. కాలుష్యం ఆహార అలవాట్ల వలన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఇలాంటి విషయాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. నేడు వైద్య రంగంలో ఆధునిక పరిజ్ఞానంతో అన్ని వ్యాధులకు చికిత్సలు అందించి నయం చేస్తూ మార్పులు వచ్చినప్పటికి చాలా మందిలో అశ్రద్ద కారణంగా అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందస్తు జాగ్రత్తలతో చాలా వ్యాధులను నిరోధించే అవకాశం ఉందన్నారు. వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ఈ కార్యక్రమంలో డాక్టర్ అమర్నాథ్ రెడ్డిని పీఎంపీ అసోసియేషన్ నాయకులు, సెట్నెల్ అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్టు యూనియన్ కౌన్సిల్‌మెంబర్ ఏ.జయప్రకాష్, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ షేక్ రసూల్, సెట్నెల్ అధికారి శ్రీనివాసరావు, అబ్దుల్ గయాజ్ అహ్మద్, వెంకటేశ్వర్లు, బ్రహ్మయ్య, జిల్లా పీహెచ్‌పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల కోటయ్య, సుస్మిత, కళాశాల కరస్పాండెంట్ మల్లిఖార్జున, ఉపాధ్యాయులు శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**వింజమూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అందులో భాగంగానే వింజమూరు మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయం నందు మంగళవారం కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించినట్లు సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కందులకు క్వింటాకు రూ.8వేలు ధర నిర్ణయించిందని పేర్కొన్నారు. మొదటి రోజే దాదాపు 687 బస్తాల కందులను సేకరించడం జరిగిందని, రైతులు పండించిన పంటకు సరైన తూకం వేసి, గిట్టుబాటు ధర కల్పించేలా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నామని ఆయన వివరించారు. సరైన సమయంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు వ్యవసాయశాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు, జిల్లాసహకార బ్యాంకు చైర్మన్ మెట్టకూరు ధనుంజయరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లకు వింజమూరు మండల రైతులు, సొసైటీ సిబ్బంది ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ మేకల రమణయ్య, అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, గని రాధా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అలాగేతెలుగుదేశం పార్టీ నాయకులు ఆరికొండ శ్రీనివాసులు, దుద్దుగుంట శ్రీనివాస్‌రెడ్డి, మండల పరిధిలోని అధిక సంఖ్యలో రైతులు పాల్గొని ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## ఇనమడుగు పీహెచ్‌సీలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ వేడుకలు




**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పురవీధుల్లో ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సీహెచ్ నిరంజన్ మాట్లాడుతూ సమాజంలో జీవించే ప్రతి ఒక్కరూ తమకు తామే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. డబ్బు పోతే మరలా సంపాదించుకోవచ్చని, ఈ నేపథ్యంలో ఆరోగ్యం దెబ్బతింటే కోలుకోవడం కష్టమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకుని పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. దంత వైద్యులు డాక్టర్ జ్యోతి ప్రభ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ దైనందిన రోజూ వారీ పనుల్లో ఆరోగ్యం మీద తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ముఖ్యంగా పౌష్టికాహారంతో పాటు శరీర పరిశుభ్రత ముఖ్యమన్నారు. దంతాలను ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఇర్ఫాన్, సీహెచ్‌వో ఎస్. ప్రభావతి, పీహెచ్ఎన్ కృష్ణమ్మ, సూపర్‌వైజర్ ఇలియాజ్, జి. రమణ, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## కలెక్టరేట్ ఎదుట రెండో రోజుకు చేరిన బీసీవై పార్టీ రిలే నిరాహార దీక్ష

**– కళ్ళకు గంతలు గట్టుకొని రెండోరోజు నిరసన – బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సమస్యల పరిష్కారం కోసమే బిసివై పార్టీ పోరాటం – బీసీల 5 డిమాండ్ల పరిష్కరిస్తారని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** కలెక్టరేట్ ఎదుట జరుగుతున్న రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ రిలే నిరాహార దీక్ష రెండో రోజు కళ్ళకు నల్ల రెబ్బలు కట్టుకొని రిలే నిరాహార దీక్ష చేపట్టాము. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సమస్యలు పరిష్కారం కోసమే బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాలతో ముందుకు పోతున్నామని తొలిరోజు మాకు మద్దతు పలికిన కుల సంఘాలకు మరియు బీసీ సంఘాలకు బీసీ ఉద్యోగ సంఘాలకు ధన్యవాదాలు తెలుపుతున్నాము అని ఆయన అన్నారు. 9వ తేదీ వరకు ఈ రిలే నిరాహార దీక్షకు అన్ని వర్గాల ప్రజలు సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. బీసీ 5 డిమాండ్ల సాధన కోసమే మా ఈ పోరాటం వారికి న్యాయం జరిగే వరకు ఈ ఉద్యమం కొనసాగిస్తామని బాలాజీ అన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న బీసీ డిమాండ్లు పరిష్కరిస్తారని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీఏసీ సభ్యులు ఎస్ ఎస్ యాదవ్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సోమ గోపాల్, ఏల్పుల రామ్మోహన్ యాదవ్, నక్క దినేష్ యాదవ్, రాష్ట్ర యూత్ కో కన్వీనర్ లీలా కృష్ణ యాదవ్, జిల్లా కో కన్వీనర్ మంగళపురి వెంకటేశ్వర్లు, మహిళ కో కన్వీనర్ సోమ అనురాధ, నెల్లూరు రూరల్ మండలం అధ్యక్షులు గారా వెంకటరమణయ్య, సెల్వం, వల్లెపు వెంకటరత్నం, ఈరోజు రిలే దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య, నెల్లూరు జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు జానపాటి రామసుబ్బయ్య, రాష్ట్ర పద్మశాలి యువసేన అధ్యక్షులు మునగపాటి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశాలి సంఘం గుత్తికొండ శ్రీనివాసులు, గౌరవ సలహాదారులు గుత్తికొండ వెంకయ్య, చింతలపూడి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వన్ మంత్ వన్ విలేజ్ రైతులకు ఎంతో ఉపయోగకరం



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త :** తోటపల్లి గూడూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ అధ్యక్షురాలు ఉప్పల స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో వ్యవసాయం, విద్య, వైద్యం, పశుసంవర్ధక, గృహనిర్మాణం, సాగునీరు, గ్రామీణ నీటి సరఫరా, మత్స్య, శక్తి, రెవెన్యూ శాఖల పనితీరును సంబంధిత అధికారులు వివరించారు. వ్యవసాయ శాఖ అధికారి శిరీష రాణి మాట్లాడుతూ మండలంలో 12,900 ఎకరాల్లో వరి సాగు జరుగుతోందని తెలిపారు. పంట నమోదు శాతం వందకు వంద పూర్తయిందని పేర్కొంటూ, రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఎకరాకు మూడు బస్తాల యూరియా అందించామని వెల్లడించారు. వైద్యశాఖ అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాల కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వీరి సుధీర్ మాట్లాడుతూ నెలకు ఒక గ్రామం కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసమావేశంలో మండల అధ్యక్షులు కొణతం రఘుబాబు, ఎంపీడీవో కే. వెంకటేశ్వరరావు, చింతోపు కార్యదర్శి ఎన్ మంజుల, జడ్పీటీసీ శేషమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చెరుకూరు శ్రీనివాసులు నాయుడు, జడ్పీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సర్వే ఆధారంగా రుణాలు మంజూరు



**కోట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని కోట మండల ఎపిఎం అనిల అన్నారు. మంగళవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన విఒఎల సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగిం చారు. మహిళలకు ఏటా కోట్ల రూపాయలు రుణాలిచ్చి వ్యవసాయ, వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో రాణించేలా ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ ఏడాదిలో సంఘాల అవసరాలను ముందు తెలుసుకుని వారిని ప్రోత్సహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. వార్షిక రుణం (జీవనోపాధి పథకం), సర్వే చేపట్టడం, ఈ ఆర్థిక సంవత్సరంలో సభ్యులకు ఎంత రుణం ఎప్పటిలోగా కావాలి, ఏ వ్యాపారం చేయనున్నారు తదితర వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. సర్వే అనంతరం వివరాల ఆధారంగా కొత్త రుణాలు ఇస్తారన్నారు. బ్యాంకు లింకేజి, స్త్రీనిధి వంటి రుణాలను ఇక నుంచి డిజిటల్ సూక్ష్మ రుణ ప్రణాళిక ద్వారా మంజూరు చేయడం జరుగుతుందన్నారు.

## శేషవాహన సేవలో సంగమేశ్వరుడు



**సంగం ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మండలకేంద్రమైన సంగంలోని శ్రీ కామాక్షిదేవి సమేత సంగమేశ్వరుని సన్నిధిలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు శేషవాహనంపైన భక్తులకు దర్శన మిచ్చా రు. స్వామి వారిని పరిమళ పుష్పాలతో అలం కరించారు. గ్రామోత్సవంలో పెద్దఎ త్తున భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శాఖవరపు శ్రీహరి, శివకుమార్ కుటుంబసభ్యులు ఉభయకర్తలుగా వ్యవహరించారు.

## భూగర్భ జలాలను రక్షించుకుందాం



**కోట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** అడుగం టుతున్న భూగర్భ జలాలను రక్షిం చుకో వాల్సిన బాధ్యత అందరిపై ఉందని కోట ఎంపిడిఓ ఆర్.దిలీప్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధి లోని చిట్టేడు గ్రామంలో సాగునీటి సంఘాల ప్రతినిధు లతో క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ దిలీప్‌కుమార్ మాట్లాడుతూ జూలై 14వ తేదీ వరకు భూగర్భ జలాల సంరక్షణపై గ్రామాల్లో అవగాహన సదస్సులు జరుగుతాయన్నారు. గ్రామాల్లో తాగు, సాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో అనుబంధ శాఖల భాగస్వామ్యం కావాల్సి ఉందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ కార్యక్రమాలను చేపట్టాలని ప్రభుత్వం పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఏఇ ఎస్.మునిరత్నం, వ్యవసాయాధికారి సుచేంద్రప్రసాద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ అరవింద్, జలసంఘం అధ్యక్షుడు వెంకటరమణయ్య, రైతులు పాల్గొన్నారు.

## హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ గా పిటి జగన్నాథ్



**బిట్రగుంట ఏప్రిల్ 7 ప్రభాతవార్త** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు జిల్లా కోఆర్డినేటర్ గా కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ పిటి జగన్నాద్ ను నియమిస్తూ దేవాలయ ధర్మాదాయ శాఖ హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ దాసరి శ్రీనివాసులు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో ఎన్నో ఆధ్యాత్మిక ధార్మిక హిందూ ధర్మ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతున్న పిటి జగన్నాద్ ను ఎంపిక చేస్తున్నట్టు ఆ ఉత్తరువు లో తెలిపారు.అయన స్వచ్చందంగా ఈ సేవలు చేసేందుకు ముందుకు రావడం తో ఈ నియామకం చేపట్టినట్లు ఆ ఉత్తరువు లో పేర్కొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులప ండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వి కులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్రస్వామి, భక్తులు ఉన్నారు.

# సమాజ సేవలో జెడ్పీ ఛైర్ పర్సన్ అరుణమ్మ

**- సైనిక్ సంక్షేమ నిధికి రూ. 1,82,116ను చెక్కును అందించిన అరుణమ్మ**
**- జెడ్పిటిసి సభ్యులు స్వచ్ఛందంగా విరాళం**



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ పాలకవర్గం లోని అధ్యక్షులు, జెడ్పిటిసి సభ్యులు స్వచ్ఛందంగా సమకూర్చిన విరాళం రూ. 1,82,116ను చెక్కు నెం. 279371, మంగళవారం ద్వారా సంబంధింత శాఖాధికారి అయిన జిల్లా సైనిక్ సంక్షేమ అధికారికి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సీఈవో శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసిలు విరాళ చెక్కును అందించ డం జరిగింది. నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ పాలకవర్గంలోని అధ్యక్షులు, జెడ్పిటిసి సభ్యులు స్వచ్ఛందంగా తమకు తోచిన మొత్తాన్ని సైనికుల సంక్షేమ నిధికి అందజేయాలని నిర్వహించడంతో ఎగిరాల మన్నించామని ఛైర్ పర్సన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆనం అరణమ్మ మాట్లాడుతూ సైనికుల త్యాగాలు అమూల్యమైనవి, మరువలేనివి. వారు దేశ సరిహద్దుల్లో నిరంతరం కాపలా కాస్తూ ప్రజల భద్రత కోసం తమ ప్రాణాలను సైతం అర్పిస్తూ ఉన్నారు. వారి సేవలను ఎవరూ సమానంగా చేయలేరు. ప్రజల కోసం అంతటి త్యాగాలు చేసి వీర మరణం పొందిన సైనికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించుటకు, వారి పిల్లల విద్యాభ్యాసానికి మరియు సేవలో ఉన్న జవాన్ల సంక్షేమానికి ఈ నిధి వినియోగించబడుతున్నందుకు సంతోషంగా వుందని ఈ సందర్భంగా తెలియజేశారు. అందువల్ల ప్రతి పౌరుడు ప్రతి సంవత్సరం తనకు తోచినంత ఆర్థిక సహాయాన్ని స్వచ్ఛందంగా అందించుటను ఒక బాధ్యతగా భావించవలసిందిగా కోరారు. ఇంతటికి చక్కటి కార్యక్రమానికి అడిగిన వెంటనే స్వచ్ఛందగా విరాళం అందచేసిన జెడ్పిటిసి సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే, అత్యధిక విరాళం మొత్తం అందచేసిన అనంతసాగరం మండలం జెడ్పిటిసి సభ్యులు రాపూరు వెంకట సుబ్బారెడ్డికి, తనవంతు సహాయంను అందించడమే కాకుండా 4 బంధుమిత్రుల వద్ద నుండి స్వచ్ఛందగా విరాళం అందచేసిన ఆత్మకూరు జెడ్పిటిసి సభ్యులు పెమ్మసాని ప్రసన్న లక్ష్మికి అరుణమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జెడ్పిటిసి సభ్యులు లక్ష్మి ప్రసన్న, గూడూరు జడ్పిటిసి సభ్యులు ఊటుకూరు యామిని, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో ఎల్. శ్రీధర్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి పాల్గొన్నారు.

## ఎన్‌బికెఆర్‌లో టెక్‌వ్యూహ 2026 సదస్సు



**కోట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో సిఎస్ఇ విభాగంలో మంగళవారం టెక్‌వ్యూహ 2కె26సదస్సు అట్టహా సంగా ప్రారంభమైంది. ముం దుగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకు మార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి మా ట్లాడుతూ యువ ఇంజనీర్లు దేశానికి ఉపయో గపడే నూతన ఆవిష్కరణలను కనుగొనాలని కోరారు. ఆ దిశగా నేటి టెక్నాలజీతో ముందుకు పోవాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ఒక్కచోటకు చేరి తమ సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇదొక మంచి అవకాశమన్నారు. రోజురోజుకు సాంకేతిక పరిజ్ఞానం పోటీ ప్రపంచంలో దూసుకుపోతోందని చెప్పారు. అనంతరం పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్ స్పాట్ ఈవెంట్స్ ఉత్సాహభరితంగా జరిగాయి. ఉత్తమ పరిశోధన పత్రాలు ఎంపికైన విద్యార్థులకు డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రోత్సాహక ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ హరినాథరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కోఆర్డినేటర్ పెంచలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసుకోవాలి



**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కోవూరు చెరువు కట్టను త్వరలో మరింత పటిష్టం చేస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో నివశిస్తున్న గిరిజనులు తమకు కేటాయించిన ఇంటి స్థలంలో నిర్మాణాలు మరింత వేగవంతం చేసుకోవాలని కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఆయన చెరువు కట్ట ప్రాంతంలో నివశిస్తున్న గిరిజనులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం చెరువులను, సాగునీటి కాలువలను పూర్తిస్థాయిలో ఆధునీకరణ చేస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతంలో నిశిస్తున్న గిరిజనులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని నెల రోజుల్లోగా ఈ స్థలాలను ఖాళీ చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సీపీఎం నాయకులు బాబు, బుజ్జయ్య, తదితరులు ఉన్నారు.

## గీతాంజలిలో 9 నుంచి జనగణన శిక్షణ





**కోవూరు, ఏప్రిల్ 7 ప్రభాతవార్త** : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 9 నుంచి జరగనున్న జనగణన కార్యక్రమంపై శిక్షణ ఇవ్వనున్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లపై మంగళవారం కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య పరిశీలించారు. ఈ శిక్షణకు సంబంధించి హాజరయ్యే వారికి ఏర్పాట్లు తదితర అంశాలపై పరిశీలన చేపట్టి కళాశాల యాజమాన్యంతో చర్చించారు. ఈ కార్యక్రమంలోఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ సురేష్, ఏఎస్‌వో , ఆర్ఐ , ఉన్నారు.

**- విధి నిర్వహణలో అంకితభావం అవసరం** గ్రామ సచివాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగి విధి నిర్వహణలో అంకిత భావం తప్పనిసరి అని కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. స్థానిక గంగవరం గ్రామంలోని సచివాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి నిర్దేశించిన వేళలు పాటించడమే కాకుండా ప్రభుత్వం ఇచ్చే పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన రిజిస్టర్లను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

## సర్వేపల్లిలో 57 మందికిరూ.75లక్షల సీఎంఆర్ఎఫ్ సాయం



**నెల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు వేదాయపాలెం కార్యాలయంలో నిర్వహించిన కార్యాలయంలో బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఇప్పటి వరకు 760 మందికి రూ.7.22 కోట్లు సాయం అందించామన్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చినా సీఎం చంద్రబాబునాయుడు ఉదారంగా స్పందిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నెల రూ.100 కోట్ల చొప్పున పేదలకు సాయం అందుతోందన్నారు.

## క్రీడాకారిణి మైధిలిని సత్కరించిన ఎమ్మెల్యే



**కావలి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** ఇండియన్ డెఫ్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హర్యానాలోని గురుగ్రామ్ వేదికగా గతనెల 23నుంచి 27వరకు నిర్వహించిన 7వ మహిళల టీ-10 జాతీయ క్రికెట్ చాంపియన్ షిప్ ఫర్ డెఫ్ పోటీల్లో ఏపి మహిళల జట్టు విజతగా నిలిచి జితాయ చాంపియన్ షిప్ ట్రోఫిని కైవసం చేసుకుంది. ఈ టర్నోమెంటు తరపన బరిలోకి దిగిన కావలి నియోజకవర్గ అల్లూరు మండల పలిపాడు గ్రామానికి చెందిన బొమ్మల మైదిలి ప్రతిభ కనపరిచింది. కావలి ఎమ్మెల్యే ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మైదిలిని శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. అంగవైకల్యాన్ని జయించి పట్టుదలతో ఆమె కనపరచిన ప్రతిభ జిల్లా కీర్తిని జాతీయ స్తాయికి తెసుకెళ్లిందన్నారు.

## 8 న మండలమీట్

**బిట్రగుంట ఏప్రిల్ 7 ప్రభాతవార్త** బోగోలు మండల సర్వ సభ్య సమావేశం ఈనెల ఎనిమిదో తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. సర్వసభ్య సమావేశం ఎంపీపీ మేకల సుజాత అధ్యక్షతన జరుగుతుందని, ఈ సమావేశానికి మండలంలోని అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాల్సిందిగా ఆయన ఆదేశించారు.

# ప్రత్యేక అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించండి

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల పర్యవేక్షణకు నూతనంగా నియమితులైన ప్రత్యేక అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో మండల, అర్బన్ స్థాయి స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ప్రత్యేక అధికారుల సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అందించే సేవలు సమర్థవంతంగా అందుతున్నాయో, లేదో ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. గిరిజనులకు ఆధార్ కార్డులు జారీ చేసే ప్రక్రియను వేగవంతం చేసి, ఈ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. అన్ని ఆధార్ కిట్లు యాక్టివ్‌గా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను ఎలాంటి పొరపాట్లు లేకుండా ఖచ్చితంగా పూర్తి చేయాలని ఆదేశించారు. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలను తరచూ తనిఖీ చేసి, ప్రజలకు అందిస్తున్న సేవలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ యాప్ వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈఓ మోహన్ రావు, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారులు శ్రీలక్ష్మి, హిమబిందు, మండలాలు, మున్సిపాలిటీల ప్రత్యేక అధికారులు, కోఆర్డినేటర్ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలతో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై కలెక్టర్ కట్టుదిట్టం



**తోటపల్లి గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త:** జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆకస్మిక తనిఖీలతో అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. ముఖ్యంగా తోటపల్లిగూడూరు మండలంలో కొనుగోలు కేంద్రాల పనితీరును నేరుగా పరిశీలిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. మండలంలోని వరిగొండలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడి రికార్డులు, ధాన్యం నమోదు విధానం, స్వీకరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని కొనుగోలు విధానం, రైతులకు అందుతున్న సదుపాయాలపై ప్రశ్నిస్తూ, పారదర్శకత పాటించాలనే దిశగా సూచనలు ఇచ్చారు. రోడ్డుపై నిలిపి ఉంచిన ధాన్యంతో వచ్చిన ట్రాక్టర్లను పరిశీలించిన ఆయన, ట్రక్ షీట్, నమోదు విధానం, ట్రాకింగ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే రైతులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి ఆదేశించారు. ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని అన్నదాతలకు భరోసా ఇస్తూ, సమయానికి చెల్లింపులు జరిగేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ తనికిలలో తోటపల్లి గూడూరు తాసిల్దార్ సుధీర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ళ వేడుకకు గండి కోట



**బుచ్చి ఏప్రిల్ 7 ప్రభాతవార్త** ఆంధ్ర విశ్వ విద్యాలయ శతాబ్ది సాహితీ మహోత్సవానికి బుచ్చిరెడ్డిపాళెం రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సాహితీవేత్త,త్రిశతక పురస్కార గ్రహీత గండికోట సుధీర్ కుమార్‌ను ఆహ్వానించారు. విశాఖపట్టణంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పడి నూరేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా శని, ఆదివారాలలో తెలుగు విశాఖ విభాగం ఆంధ్ర విశ్వ కళా పరిషత్ ఏర్పాటు చేసిన ప్రత్యేక సాహితీ కార్యక్రమంలో " ఆంధ్ర విశ్వకళాపరిషత్ -గొప్పతనం ,విశిష్టతపై ప్రసంగించును న్నారు. ఎందురు మహానుభావులను సాహితీ వేత్తలను సృజనకారులను అందించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ళ వేడుకలలో అమ్మా! నీకు వందనం " శీర్షికతో కవితాగానం చేయనున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ వందేళ్ళ వేడుకకు అవకాశం దక్కించుకున్న గండికోటను ఏంఈఒ. ఎం.దిలీప్ కుమార్, పి.వి రత్నం, ఉపాధ్యాయులు,సాహితీవేత్తలు మిత్రులు అభినందించారు.

## వక్స్‌బోర్డు స్థలాన్ని పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ స్థానిక మను మసిద్ది నగర్ ప్రాంతంలోని వక్స్ బోర్డు స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ ఏపిజే అబ్దుల్‌కలాం ఇంటర్‌నే షనల్ స్కూల్ నిర్మాణ పనుల పరోగతిని మంగళవారం అధికారులతో కలిసి పర్యవేక్షించారు. నిర్దేశించిన సమయం లోపు అత్యంత నాణ్యతతో నిర్మాణ పనులన్నీ పూర్తి చేసి పాఠశాల భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ సిటి ప్లానర్ ఇన్‌చార్జ్ రఘునాథరావు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 7 ప్రభా తవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ పారిశుద్ధ్య నిర్వ హణ పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక 18వ డివిజన్ హరనాథపురం ఎక్స్ టెన్షన్ ఏరియాలో అధి కారులతో కలసి పర్యటించారు. డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మించిన డ్రైను కాలువలు, సిసిరోడ్డు నిర్మాణ పనులు నాణ్యతను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. డ్రైన్ కాలువల ద్వారా మురుగునీటి ప్రవాహం సాఫీగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు. స్థాని కంగా ఒక భవన నిర్మాణానికి సంబంధించి మెటిరీయల్ రోడ్డుకు అడ్డంగా ఉండడాన్ని గమనించిన కమిషనర్ వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని యజమానులకు సూచించారు. రోడ్డును ఆక్రమిస్తూ ఎలాంటి భవన నిర్మాణ సామాగ్రి శిధిలాలను డంపు చేయరాదని కమిషనర్ వారిని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నగరపాలక సంసథ ఇన్‌చార్జ్ సిటి ప్లానర్ రఘునాధరావు, ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ విభాగం, టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన లేవుట్ల అనుమతులను పరిశీలించిన కమిషనర్ వైఓ.నందన్



**నెల్లూరు కార్పోరేషన్, ఏప్రిల్ 7 ప్రభాతవార :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ.నందన్ స్థానిక 17వ డివిజన్ గుండ్లపాలెం ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న లేవుట్లను టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులతో కలసి మంగళవారం పరిశీలించారు. లేవుట్ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైన్స్ కనెక్టింగ్ రోడ్లనిర్మాణాలను, నాణ్యతను కమిషనర్ పరిశీలించారు. లేవుట్ల నిర్మాణానికి అవసరమైన అనుమతులు, ప్లాను తదితర పత్రాలను కమిషనర్ తనిఖీ చేసి లేవుట్ నిర్వాహకులకు వివిధ సూచనలు జారీ చేశారు. అనుమతించిన మేరకు మాత్రమే లేవుట్ నిర్మాణం జరిగేలా పర్యవేక్షించాలని టౌన్‌ప్లానింగ్ అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈకార్యక్రమంలో నెలూరు నగరాపలక సంస్థ టౌన్‌ప్లానింగ్ సిటీ ప్లానర్ ఇంచార్జ్ జగన్నాదరావు, టౌన్‌ప్లానింగ్ విభాగం అదికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

## గూడలిలో వైభవంగా గ్రామోత్సవం



**కోట, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** కోట మండలం గూడలి గ్రామంలో కామాక్షిదేవి సమేత శ్రీ సంగమేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భా గంగా మంగళవారం ఆలయంలో అబిషే కాలు నిర్వహించారు. భక్తులు తరలి వచ్చి ఆరాధ్య దైవం సంగమేశ్వరస్వామిని దర్శించు కున్నారు. ఈ వేడుకలను కనులారా వీక్షిం చారు. పగలు రాత్రి వేళల్లో నిర్వహించిన వాహన సేవలను వీక్షించి ఆధ్యాత్మికత దివ్యానుభూతి పొందారు. వేదపం డితులు కార్తీక్ శర్మ ఉపన్యాసాలు చేశారు. ఆలయ ధర్మకర్తలు పల్లెముల్లు వెంకటకృష్ణారెడ్డి, ఇఓ పెంచల వరప్రసాద్‌లు పర్యవేక్షించారు.

# మాపై రాసిన రాతలకు మేం ఎదురు తిరిగితే మీ పత్రిక బయటకు కూడా రాలేదు

**నెల్లూరులో మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి**



**నెల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త-వైద్యం** ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి కార్యాలయాలపై వైసీపీ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. మీ పత్రికలో మాపై రాసిన రాతలకు మేం ఎదురు తిరిగితే మీ పత్రిక ఒక్క రోజు కూడా బయటకు రాలేదు. ఘోరాతి ఘోరమైన, నీచాతినీచమైన రాతలను మాపై మీ పత్రికలో వండివర్చారు. అంబటి రాంబాబు, కాకాణి గోవర్ధన్‌రెడ్డి వాడే ఘోరమైన భాష కంటే దారుణంగా రాధాకృష్ణ వ్యాఖ్యానించలేదే. రాజధాని విషయంలో జగన్‌రెడ్డి ఏంచెబితే దానికి ఎస్ అనేందుకు వైసీపీ నేతలు సిద్దపడ్డారని మాత్రమే అన్నారు. మొదటేమో అమరావతి అంటే జై కొట్టారు. ఆ తర్వాత మూడు రాజధానులంటే ఆహా.. ఓహో అన్నారు. ఇప్పుడు మా విగన్ అంటే జేజేలు పలుకుతున్నారు. ఇదే క్రమంలో రేపు కుటుంబ సభ్యులను కూడా మీ వాళ్లు కాదంటే కూడా సరేననే పరిస్థితిలో ఉన్నారని మాత్రమే వ్యాఖ్యానించారు. వీకెండ్ కామెంట్ బై ఆర్కేలో రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యానం తప్పేముంది. స్వర్గంలో ఉన్న మా తల్లిదండ్రులను కూడా వైసీపీ నేతలు ఘోరంగా అవమానించారు. ఆ విధంగా ఆర్కే మాట్లాడారా జగన్ రెడ్డి సొంత తల్లికి వ్యతిరేకంగా వైసీపీ నేత రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, ప్రెస్‌మీట్ పెడితే మీ పత్రికలో ఫస్ట్ పేజీబ్యానర్, లోపలఫుల్ పేజీ వార్తలురాశారు. మీరా మహిళలు, మహిళల గౌరవం గురించి మాట్లాడేది. ప్రజాస్వామ్య దేశంలో ఒక జర్నలిస్టుగా ఆర్కే తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మీకు అభ్యంతరం ఉంటే ఖండన ఇచ్చుకోండి. అంతే కానీ దాడులకు తెగబడుతారా, వైసీపీ నేతలతీరు చాలాఅభ్యంతకరంగా ఉంది. పద్దతి మార్చుకోవాలని హితవు పలుకు తున్నామన్నారు.

## నెల్లూరులో ఆరోగ్య ప్రభంజనం



**నెల్లూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త-వైద్యం** పేదల కళ్లల్లో వెలుగులు నింపుతున్న మంత్రి నారాయణ పేదల పాలిటఆపద్బాంధవుడు 54వ డివిజన్‌లో ముమ్మరంగా నారాయణ నేత్రజ్యోతి.. పైసా ఖర్చు లేకుండా ఇంటి ముంగిటకే కార్పొరేట్ వైద్యం మంత్రి నారాయణ సంకల్పం..సామాన్యుడికి ఆరోగ్య భాగ్యం ఆపదలో అండగా.. ఆరోగ్యంలో తోడుగా..నెల్లూరులో ప్రభంజనం సృష్టిస్తున్న మంత్రి నారాయణ ఉచిత వైద్య శిబిరాలు నెల్లూరు 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంత్రి నారాయణ గారు చేపట్టిన ప్రతి గడపకు ఆరోగ్య భరోసా కార్యక్రమం అత్యంత ఘనంగాజరిగింది. ఈ సందర్భంగా వైద్య బృందాలు నాయకులు ఇంటింటికీ వెళ్లి ఆరోగ్య అవగాహన కరపత్రాలను పంపిణీ చేయగా, అనంతరం నారాయణ నేత్ర జ్యోతి, నారాయణ దంత సురక్షకార్యక్రమాల ద్వారా ఇప్పటివరకు మొత్తం 2,986 మందికి కంటి పరీక్షలు, 1,556 మందికి ఉచితంగా కంటి అద్దాల పంపిణీ, 45 మందికి అత్యంత ఖరీదైన కంటి శస్త్రచికిత్సలు 1,600 మందికి పైగా దంత చికిత్సలను పూర్తి ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా నాయకులు , వైద్యులు మాట్లాడుతూ.. కేవలం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నాడే కాకుండా, నెల్లూరు నగరంలోని ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యాన్ని పైసా ఖర్చు లేకుండా చేరువ చేయడమే లక్ష్యంగా మంత్రి నారాయణ ఈ నిరంతర కార్యక్రమాన్ని చేపట్టారని, అందుకే ఆయన ప్రజల పాలిట ఆపద్బాంధవుడు అయ్యారని కొనియాడారు. సామాన్యుల ఆరోగ్యం కోసం నిరంతరాయంగా సాగుతున్న ఈ ఆరోగ్య విప్లవం నగరంలోని అన్ని డివిజన్లలో కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ ,ఆప్తాల్మాలజీ ప్రొఫెసర్ డాక్టర్ సుధ,వైద్య పరిపాలన పర్యవేక్షకులు తి.బి.టీ. శేఖర్ రెడ్డి, నాయకులు నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ మెంబర్ షేక్. జమీర్,ప్రెసిడెంట్ షాహిద్ కార్పొరేటర్ సఫియా ముజీర్,పార్లమెంట్ మైనారిటీ అధికార ప్రతినిధి షేక్ జంషీద్,యూనిట్ ఇంచార్జి ఖాదర్ బాషా,కోయూనిట్ ఇంచార్జి మునీర్,యూత్ ప్రెసిడెంట్ ముస్టాక్,బూత్ కన్వీనర్ హసీబ్, అస్లాం బూత్ లెవెల్ అసిస్టెంట్ ఇస్మాయిల్,ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దంతం రవణమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖాదర్ భాష,డివిజన్ యూత్ ప్రెసిడెంట్ ఖలీల్ డివిజన్ యూత్ జనరల్ సెక్రటరీ ఫైజు, ప్రభావితులుమక్కే. శివప్రసాద్,సుభాని తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వ్యాపారం నిర్వహించాలి

**- జాయింట్ కలెక్టర్ ఎం వెంకటేశ్వర్లు**



**నెల్లూరు కలెక్టరేట్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** ప్రజల ఆరోగ్యం ప్రాధాన్యతగా కల్తీ, నాణ్యత లేని ఆహార పదార్థాల విక్రయదారులపై, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని జాయింట్ కలెక్టరు, మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యం ప్రాధాన్యతగా కల్తీ, నాణ్యత లేని ఆహార పదార్థాల విక్రయదారులు, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫుడ్ సేఫ్టీ, స్టాండర్డ్స్ అథారిటీ వారి ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006 అనుసరించి నెల్లూరు జిల్లా నందు వివిధ రకాలైన నాణ్యత లేని ఆహార పదార్థాలను అమ్ముచున్న వ్యాపారులు, తయారీదారులు, హోటల్స్ వారిపై ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేసి వివిధ రకాలైన వ్యాపారస్తులపై నమోదు చేయబడిన వివిధ కేసులను విచారించుట జరిగింది. ఆ విచారణలో ఐదుగురు వ్యాపారులకు మొత్తం ఒక లక్ష ఇరవైఐదు వేల రూపాయలు జరిమానా విధించుట జరిగింది. పలావు బియ్యం ప్యాకెట్ పై కల లేబుల్ వివరాలు సరియైన విధంగా లేని కారణంగా నలభై వేలు రూపాయల జరిమానాను సదరు తయారీ దారునకు విధించారు. అదేవిధంగా నగరంలోని డ్రై ఫ్రూట్ షాపును ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు తనిఖీ చేసిన సమయంలో కాలం చెల్లిన డ్రై ఫ్రూట్స్ కనుగొనిన కేసులో ఇరవై అయిదు వేల రూపాయల జరిమానా విధించినారు. నగరంలోని ఐస్ క్రీం తయారీ కేంద్రం తనిఖీ చేసిన సమయంలో తయారీ కేంద్రం నందు గడువు తీరిన పదార్థాలు కొన్ని ఐస్ క్రీం తయారీ కేంద్రం నందు ఫుడ్ సేఫ్టీ అధికారులు కనుగొనిన కేసులో ఇరవై వేల రూపాయల జరిమానా విధించినారు. గొలగముడిలో కల ఒక రెస్టారెంట్ నందు కూడా ఏ విధమైన వివరాలు లేని నూడుల్స్‌ను కిచన్ నందు ఫుడ్ సేఫ్టీ అధికారులు కనుగొనిన కేసులో సదరు రెస్టారెంట్ యజమానికి ఇరవై వేల రూపాయల జరిమానా విధించారు. అదే విధంగా నెల్లూరు నగరంలోని కొత్తూరు నందు గల ఒక ఫుడ్ సెంటర్ నందు కల ధనియాల పౌడర్ ప్యాకెట్ పై లేబుల్ నందు కల న్యూట్రిషనల్ వివరాలు తప్పుగా ముద్రించినందులకు గాను సదరు తయారీ దారునకు ఇరవై వేల రూపాయలు అపరాధ రుసుం చెల్లించాల్సిందిగాను, సరియైన వివరాలు ముద్రించి మాత్రమే అమ్మకం కొనసాగించవలసినదిగా హెచ్చరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా నందు ప్రతి ఒక్క ఆహార పదార్థాలు అమ్మువారు, తయారీదారులు, సరఫరా చేయువారు హోటల్స్ నందు విక్రయించు వారు అందరూ తగు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వ్యాపారము నిర్వహించుకోవాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ వారి లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని లేనియెడల పది లక్షల రూపాయలు వరకు జరిమానా విధించబడునని తెలియజేశారు. అదేవిధంగా వివిద హోటల్‌లో నిషేధిత రంగులను కలిపి మాంసాహార, శాకాహార పదార్థాలను తయారుచేసి ప్రజలకు విక్రయించిన కేసులలో మొత్తం 18 హోటళ్లపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతున్నదని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రణుతి ఫ్లోరా, నీరజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

**- నూతన రోడ్లును ప్రారంభించిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



**గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముం దుకు వెళుతుందని ఇందులో భాగంగా నేడు నాలుగు కోట్ల 45 లక్షల రూపాయల నిధులతో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకు న్నామని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా గూ దూరు పట్టణ సమీపంలోని చెన్నై -కలకత్తా జాతీయ రహదారి నుండి పురిటిపాలెం ఎస్టి కాలనీ వరకు కోటి 50 లక్షల రూపాయల నిధులతో రోడ్ల నిర్మాణానికి, గూడూరు మండల పరిధిలోని పగడాలపల్లి ఎస్టీ కాలనీలో 96 లక్షల రూపాయల నిధులతో, గూడూరు పట్టణం గాంధీ నగర్ ప్రాంతం నుండి మంగళపూర్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలకాలను ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆవిష్కరించారు. నూతనంగా నిర్మించిన రోడ్లను ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశాల్లో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. గత వైసిపి పాలనలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులు మాత్రం కనబడుతున్నాయని ఆయన ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారం సమయంలో ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రణాళికబద్ధంగా పరిష్కరిస్తున్నానని వివరించారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారుల పర్యవేక్షణలో రోడ్ల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో రూపొందుకుం టున్నాయని అందుకు అధికారులను అభినందిస్తున్నట్లు తెలిపారు. నిజాయితీతో పని చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకుని రాబోయే ఎన్నికల్లో విజయం అందించాలని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కనీసం రాష్ట్రానికి రాజధాని కూడా ప్రశ్నార్థకంగా మారిన తరుణంలో ప్రస్తుత ఎన్‌డిఏ ప్రభుత్వం అమరావతికి రాజధాని హోదా కల్పిస్తూ పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయడం జరిగిందని ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.